

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 28-07-2025 | సంపుటి - 24 | సంచిక - 83 | రూ : 4 | పేజీలు:


# భారతరత్న కలాంకు ప్రధాని మోదీ ఘన నివాళి..

## ఆయనొక స్ఫూర్తిదాయక దార్శనికుడు



- మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళి
- కలాం స్ఫూర్తిదాయక దార్శనికుడు, గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడిన మోదీ
- యువతకు ఆయన ఆలోచనలు ఎంతో ప్రేరణ ఇస్తాయని 'X' లో పోస్ట్
- భారత్‌ను అణుశక్తిగా మార్చడంలో కలాం పాత్ర మరువలేనిదన్న జేపీ నడ్డా
- మిస్సైల్ మ్యాన్‌కు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖుల నివాళులు

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కలాం ఒక స్ఫూర్తిదాయక దార్శనికుడని, గొప్ప శాస్త్రవేత్త అని, ఆదర్శవంతమైన దేశభక్తుడని ప్రధాని కొనియాడారు. దేశ యువతకు ఆయన ఆలోచనలు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. ఆదివారం కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' ద్వారా స్పందించారు. "మన ప్రియతమ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఆయన వర్ధంతి నాడు నివాళులర్పిస్తున్నాను. దేశం పట్ల ఆయనకున్న అంకితభావం ఆదర్శప్రాయం. అభివృద్ధి చెందిన, బలమైన తరువాయి 2లో



### హరిద్వార్ లో విషాదం..

## ఆలయంలో తొక్కిసలాట

- ఆరుగురు భక్తులు మృతి
- పలువురికి తీవ్ర గాయాలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఆదివారం ఉదయం ఆలయానికి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు
- గాయపడిన వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన అధికారులు

ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు చనిపోయారు. మరికొందరికి గాయాలయ్యాయని సమాచారం. శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం ఆలయానికి భక్తులు పోటెత్తారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో క్యూలైన్ లో తోపులాట చోటుచేసుకుంద తరువాయి 2లో

### సింగపూర్ తో గ్యాప్ వచ్చింది...

## అది సరిచేయడానికే వచ్చాను

### : సీఎం చంద్రబాబు

- సింగపూర్ లో తెలుగు వారితో సీఎం చంద్రబాబు సమావేశం
- సింగపూర్ మళ్లీ ఏపీ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చన్న చంద్రబాబు
- కానీ జరిగిందేమిటో వారికి వివరిస్తానని వెల్లడి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన తొలిరోజున ఏపీఎన్ఆర్‌టీ భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలుగు డయాస్పొరా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగపూర్ తో పాటు, పొరుగున్న మరో ఐదు దేశాల నుంచి తెలుగు ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. "సింగపూర్ దేశం అంటే నాకు చాలా తరువాయి 2లో






## థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలపై

# ట్రంప్ కీలక ప్రకటన

- మరోసారి శాంతి దూతగా మారిన ట్రంప్
- థాయ్‌లాండ్, కంబోడియా మధ్య గత మూడు రోజులుగా ఘర్షణలు
- ఇరు దేశాల మధ్య ఘర్షణలకు త్వరలోనే ముగింపు అన్న ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన మధ్యవర్తిత్వంతోనే పాక్, భారత్ మధ్య కాల్పులు నిలిచాయని పదేపదే చెప్పిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన మరోసారి శాంతి దూతగా మారారు. థాయ్‌లాండ్, కంబోడియా మధ్య గత మూడు రోజులుగా జరుగుతున్న ఘర్షణలకు త్వరలోనే ముగింపు పడనుందని ట్రంప్ ప్రకటించారు. ఇరు దేశాలు తక్షణ కాల్పుల తరువాయి 2లో



## రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి : హరీశ్ రావు

2లో

## బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్

- తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందన్న కేటీఆర్
- విలీనం చేసే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- ఇది పసలేని వాదన అంటూ వ్యాఖ్యలు



2లో

### ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో

## అంతకు వడ్డీతో కలిపి తీసుకువస్తాం

- సింగపూర్ లో తెలుగు డయాస్పొరాతో మంత్రి నారా లోకేశ్ సమావేశం
- రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కష్టపడుతోందని వెల్లడి
- సింగపూర్ ను ఆదర్శంగా తీసుకుని కొత్త విధానాలు అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతలా నాశనమైందో మీకు తెలుసు... రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు.... చంద్రబాబు గారి పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి... మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను తరువాయి 2లో




## ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్... నలుగురు మావోల మృతి

2లో

# భారతరత్న కలాంకు ప్రధాని మోదీ ఘన నివాళి.. ఆయనొక స్ఫూర్తిదాయక దార్శనికుడు

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌ను నిర్మించేందుకు ఆయన ఆలోచనలు దేశంలోని యువతను ప్రేరేపిస్తాయి" అని మోదీ తన పోస్ట్‌లో రాశారు. రాష్ట్రపతి కాకముందే "రాష్ట్ర రత్న"గా ప్రజల మన్ననలు పొందిన అరుదైన వ్యక్తి కలాం అని గతంలో మోదీ ప్రశంసించిన విషయం తెలిసిందే. భారతదేశ 11వ రాష్ట్రపతిగా 2002 నుంచి 2007 వరకు సేవలందించిన డాక్టర్ కలాం, నిరాడంబర జీవితం, నిష్పక్షపాత వైఖరితో ప్రజలందరి గౌరవాన్ని పొందారు. 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన ఆయన, దేశ రక్షణ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారు. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు నేతృత్వం వహించి అగ్ని, పృథ్వీ వంటి శక్తివంతమైన క్షిపణుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 1998లో జరిగిన పోఖ్రాన్II అణు పరీక్షల్లోనూ ఆయన ముఖ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. కలాం వర్ధంతి సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా కూడా నివాళులర్పించారు. కలాం జీవితం అద్భుతమైన పోరాటానికి, విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. భారత్‌ను అణుశక్తిగా నిలపడంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని నడ్డా అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ, కలాం జీవితంలోని నిరాడంబరత, దేశభక్తి యావత్ దేశానికే ప్రేరణ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు శాస్త్ర, విద్యా రంగాలకు ఎప్పటికీ వెలుగునిస్తాయని తెలిపారు. ప్రజల రాష్ట్రపతిగా గుర్తింపు పొందిన డాక్టర్ కలాం, యువతకు, విద్యార్థులకు స్ఫూర్తినివ్వడాన్ని ఎంతగానో ఇష్టపడేవారు. 2015 జులై 27న షిల్లాంగ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తుండగా గుండెపోటుతో కుప్పకూలి తుదిశ్వాస విడిచారు.

# బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్

తెలంగాణ ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని, తమ పార్టీని మరే ఇతర పార్టీలోనూ విలీనం చేసే ప్రశ్నే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ పై విధంగా స్పందించారు. బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు. రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు. స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు విలీనం అంశం తెరపైకి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరూ కలిసి వస్తే తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

# హరిద్వార్ లో విషాదం.. ఆలయంలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ని తెలుస్తోంది. ప్రమాదం గురించి సమాచారం అందడంతో ఎమర్జెన్సీ బృందాలు హుటాహుటిన ఆలయానికి చేరుకున్నాయి. గాయపడిన భక్తులను దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించాయి. ఈ ఘటనలో గాయపడిన భక్తులలో కొందరి పరిస్థితి సీరియస్ గా ఉందని వైద్యులు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానసా దేవి ఆలయంలో తొక్కిసలాట జరిగి ఆరుగురు చనిపోయిన విషయాన్ని గర్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ధ్రువీకరించారు. విషయం తెలిసిన వెంటనే ఆలయం వద్దకు బయలుదేరానని, ఘటనా స్థలాన్ని పరిశీలించాక ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

# థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలపై ట్రంప్ కీలక ప్రకటన

విరమణ చర్చలకు అంగీకరించాయన్నారు. ప్రస్తుతం కంబోడియా పర్యటనలో ఉన్న ఆయన ఇరు దేశాధినేతలతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిపారు. ఘర్షణలు ఇలాగే కొనసాగితే అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు ప్రమాదంలో పడతాయని ఇద్దరినీ హెచ్చరించానని తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ వేదికగా ప్రకటించారు. దాంతో రెండు దేశాలు దారికి వచ్చాయని తెలిపారు. దెబ్బకు దిగొచ్చి శాంతి చర్చలకు అంగీకరించాయని తన పోస్టులో పేర్కొన్నారు.

**థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు.. 32 మంది మృతి**

కాగా, థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు శనివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య 32కి చేరుకుంది. 1,30,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ఐక్యరాజ్యసమితికి చెందిన భద్రతా మండలి శుక్రవారం న్యూయార్క్‌లో రహస్యంగా అత్యవసర సమావేశం నిర్వహించి థాయ్‌కంబోడియా తాజా ఘర్షణలపై చర్చలు జరిపింది. కాగా, ఘర్షణ పడుతున్న రెండు దేశాలతో పాటు 10 ఆగ్నేయాసియా దేశాలతో కూడిన ప్రాంతీయ సంఘం ఆసియన్‌కి సారథ్యం వహిస్తున్న మలేషియా కాల్పుల విరమణ జరపాలని ఇరు దేశాలకు పిలుపునిచ్చింది.

# రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి

నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు.

# మళ్లీ ఒకే వేదికపై మెరిసిన ఉద్ధవ్‌రాజ్ సోదరులు



ముంబయి: విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే , రాజ్ ఠాక్రేలు మరోసారి ఒకే వేదికపై మెరిశారు. మహారాష్ట్ర ప్రభుత్వ త్రిభాషా సూత్రానికి వ్యతిరేకంగా ఇటీవల వర్లిలో చేపట్టిన ఉమ్మడి నిరసన కార్యక్రమంలో దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్న ఈ సోదరులు.. తాజాగా మాతోశ్రీ వేదికగా సమావేశమయ్యారు. మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పుట్టిన రోజు వేడుకల వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్‌ఠాక్రే ఆదివారం ఉద్ధవ్ నివాసమైన మాతోశ్రీకి తన అనుచరులతో కలిసి వచ్చారు. పుట్టిన రోజు సందర్భంగా తన సోదరుడికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. అలాగే, వీరిద్దరూ బాలాసాహెబ్ ఠాక్రే చిత్రపటం ముందు ఫొటో దిగారు. ఈ సందర్భంగా కరచాలనం చేస్తూ ఠాక్రే సోదరులిద్దరూ చిరునవ్వులు చిందించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాక్రే బాలాసాహెబ్ కుర్చీకి నమస్కరించి ఆయన ఆశీస్సులు తీసుకొని నివాళులర్పించారు. మాతోశ్రీలో జరిగిన ఈ కలయిక ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను మరింతగా తగ్గించేందుకు, దాయాదుల మధ్య సంబంధాల్ని మెరుగుపరిచేందుకు ఓ సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బాలాసాహెబ్ ఠాక్రే చివరి రోజుల్లో 2012లో రాజ్‌ఠాక్రే అధికారికంగా మాతోశ్రీని సందర్శించారు. ఆ తర్వాత 2019 జనవరిలో తన తనయుడు అమత్ ఠాక్రే వివాహ వేడుకకు ఉద్ధవ్, ఆయన కుటుంబ సభ్యులను ఆహ్వానించి వెంటనే వెళ్లిపోయారు. ఆ తర్వాత మళ్లీ మాతోశ్రీలో ఇద్దరు సోదరులు కలవడం ఇదే తొలిసారి. రాజ్‌ఠాక్రే వెంట ఎంఎన్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బాల నందగావ్కర్, నితిన్ సర్దేశాయ్ ఉన్నారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇలా కలుసుకుంటుండటం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

# సింగపూర్ తో గ్యాప్ వచ్చింది... అది సరిచేయడానికే వచ్చాను



అభిమానం... గౌరవం. నీతి, నిజాయతీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళతారు. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది. నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది... రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా... తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని... సింగపూర్ ప్రభుత్వంలో, సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను. సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు... మీ మీద కూడా ఉంది" అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

**పెట్టుబడులతో రండి**

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ఏపీలో 20 పోర్టులు వస్తాయి.. 15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు.

**ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం**

"తిరుపతి బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను" అని చంద్రబాబు చెప్పారు.

**సరైన నాయకుడు ప్రధాని మోదీనే**

"ప్రస్తుతం భారత దేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు... చాలా మంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్ 1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది.

# ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో అంతకు వడ్డీతో కలిపి తీసుకువస్తాం



ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో, అంతకు అంత వడ్డీతో కలిపి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

*** తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబు**

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని, దానిని నిలబెట్టింది ఎన్టీ రామారావు గారని లోకేశ్ పేర్కొన్నారు. తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపింది చంద్రబాబు అని, ఆయనే మన బ్రాండ్ అని అన్నారు. ఐటీ గురించి కొందరు విమర్శించినా, చంద్రబాబు ఇంజినీరింగ్ కళాశాలలను స్థాపించినప్పుడు విమర్శించినా, ఈ రోజు అదే కంప్యూటర్లతో తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రవాస భారతీయులు ఉండగా, ఫార్ ఈస్ట్‌లో మాత్రమే 3 లక్షల మంది ఉన్నారని, సింగపూర్ సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుండి పెద్ద ఎత్తున తెలుగువారు తరలిరావడం మన శక్తికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు.

*** సీబీఎన్ బ్రాండ్ తో పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాల సృష్టి**

ప్రతి దేశానికి, వస్తువుకు ఒక బ్రాండ్ ఉన్నట్లే, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అంటే సీబీఎన్ బ్రాండ్ అని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ బ్రాండ్‌తో ప్రపంచంలో ఎక్కడికెళ్ళినా పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రానికి పెట్టుబడులు సాధించే తమ ప్రయత్నాలకు ఎన్ఆర్ఐల సహకారం అవసరమని కోరారు. సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకుని నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామని, వేగంగా వ్యాపారం చేసేందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు. దాదాపు 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలు, హైవేలు, భూములు వంటి అపారమైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని, ఇది పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారనుందని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వ, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయని, ఎస్ఆర్ఎం, విట్, అమృత వంటి విద్యాసంస్థలు వచ్చాయని, బిట్స్ పిలానీ త్వరలో రానుందని వెల్లడించారు. "20 లక్షల ఉద్యోగాల కల్పన... ఇదే మన నినాదం... ఇదే మన విధానం" అని లోకేశ్ పునరుద్ఘాటించారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో జన్మభూమి కార్యక్రమానికి ఎన్నారైలు అండగా నిలిచారని, ఇప్పుడు జీరో పావర్టీ లక్ష్యంగా చంద్రబాబు తలపెట్టిన పీ4 (P4) కార్యక్రమంలో ప్రవాసులు భాగస్వాములు కావాలని కోరారు. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలన్నదే చంద్రబాబు గారి కోరిక అని, ఆరోగ్యవంతమైన, సంపన్నవంతమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం అందరూ కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పీ4 లో మార్గదర్శిగా చేరి పేద కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

*** డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి, స్కిల్ డెవలప్‌మెంట్**

ఆంధ్రప్రదేశ్‌లో 'డబుల్ ఇంజిన్ సర్కార్' నడుస్తోందని, కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఐదేళ్లలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వడ్డీతో సహా తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇతర దేశాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) కంపెనీలను కూడా ప్రోత్సహిస్తామని, ప్రపంచవ్యాప్తంగా 80 శాతం ఉద్యోగాలు ఎంఎస్ఎంఈల ద్వారానే వస్తున్నాయని పేర్కొన్నారు. టీసీఎస్‌లో 35 శాతం తెలుగువారు పనిచేస్తున్నారని, అందుకే ఏపీకి వస్తున్నామని టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారని లోకేశ్ గుర్తు చేశారు. శాసనసభ్యుల్లో 50 శాతం మంది కొత్తవారు ఉన్నారని, మంత్రివర్గంలో 17 మంది కొత్తవారు ఉన్నారని, అందరూ సహకరిస్తే ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1గా తయారుచేస్తామని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తామని లోకేశ్ అన్నారు. సింగపూర్‌లో ఇంతమంది తెలుగువారు రావడం తన జీవితంలో మర్చిపోలేని రోజని, ఇక్కడున్న వారిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే తపన కనిపిస్తోందని ఆయన ప్రశంసించారు. ఏపీఎన్ఆర్టీ 2.0ని ప్రారంభించామని, ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలున్నా ఏపీఎన్ఆర్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చివరగా, పహల్గాం దాడిలో వీరమరణం పొందిన మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్‌కు నివాళులర్పించాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్... నలుగురు మావోల మృతి



ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్కౌం టర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. మృతులపై మొత్తం రూ. 17 లక్షల రివార్డు ఉంది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ దళాలు బాసగూడ, గంగలూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దక్షిణపశ్చిమ కారిడార్‌లో మావోయిస్టుల కార్యకలాపాలపై నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ ప్రారంభించాయి. నిన్న సాయంత్రం ప్రారంభమైన కాల్పులు రాత్రంతా అడపాదడపా కొనసాగాయి. మృతి చెందిన మావోయిస్టులను హుంగా, లక్కె , భీమే, నిహాల్ అలియాస్ రాహుల్ గా గుర్తించారు. వీరంతా నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరోకు చెందినవారని అధికారులు తెలిపారు.ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భద్రతా సిబ్బంది భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఒక ఇన్‌సాస్ రైఫిల్, ఒక .303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఒక బీజీఎల్ లాంచర్, ఒక సింగిల్ షాట్ 315 బోర్ రైఫిల్, ఒక ఏకే47 ఉన్నాయి. అనేక మ్యాగజీన్‌లు, లైవ్ రౌండ్లు, గ్రనేడ్‌లు, బీజీఎల్ సెల్‌లు, మావోయిస్టు సాహిత్యం, నిత్యావసర వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు.

# ఆరు రోజుల తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సీఎం స్టాలిన్

తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ఆదివారం సాయంత్రం చెన్నైలోని అపోలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆరు రోజుల క్రితం ఆయనకు ఒక్కసారిగా కళ్ళు తిరగడంతో ఆసుపత్రిలో చేరారు. 72 ఏళ్ల స్టాలిన్ జూలై 21 ఉదయం వాకింగ్ చేస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను చెన్నైలోని థౌజండ్ లైట్స్ ప్రాంతంలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలోనూ ముఖ్యమంత్రి సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, తన ఆసుపత్రి బెడ్ నుంచే ప్రభుత్వ వ్యవహారాలను పర్యవేక్షించారు. వైద్య బృందం ప్రకారం, ప్రాథమిక పరీక్షలలో ఆయన గుండె కొట్టుకోవడంలో స్వల్ప హెచ్చుతగ్గులు గుర్తించారు. దీంతో ఆయన గుండె ఆరోగ్యాన్ని మరింత క్షుణ్ణంగా అంచనా వేయడానికి యాంజియోగ్రామ్ నిర్వహించారు. అపోలో ఆసుపత్రి విడుదల చేసిన మెడికల్ బులెటిన్‌లో, వైద్యులు స్టాలిన్ చికిత్సకు బాగా స్పందించి పూర్తిగా కోలుకున్నారని పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అపోలో హాస్పిటల్స్‌లోని నిపుణుల బృందం పర్యవేక్షణలో తన చికిత్సను పూర్తి చేసుకున్నారు. ఆయన ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు.

# కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ 3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు రవికాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోవ కుమార్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఎండీ. జమీల్, రఘుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రధాన



కార్యదర్శి సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎండి. సామియుద్దీన్, సూర్య మౌళి రెడ్డి, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవీంద్రా రెడ్డి, మణికంఠ, గణేష్ గౌడ్, మహిళా కార్యదర్శి దివ్యా రెడ్డి, అనిత, కోశాధికారి నరసింహ చారి, సంయుక్త కోశాధికారి ఆర్.సతీష్, ధర్మ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మారుతి నాయుడు, నాగేశ్వర రావు, ఆంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, తులసి రామ్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో వైభవంగా నల్లపోచమ్మ అమ్మవారి బోనాలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి మండల పరిధి బాచుపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ దేవాలయం (ఏడు గుళ్ళ)లో అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లపోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బాచుపల్లి మండల ప్రజలందరికీ భోనాల పండుగ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కాసాని వీరేష్, ఆగం రాజు, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జీహెచ్ఎంసి కార్పొరేటు జగన్, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉత్తమ సేవలను అందించి వారి నుండి మన్నన్నలను పొందాలి

*** బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రజలకు ఉత్తమ సేవలను అందించి వారి నుండి మన్నన్ననలు పొందాలని బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ సరిగూడెం మార్గంలో ఓఆర్ఆర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియోని ఆదివారం ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, స్థానిక నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు..

## ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి

*** జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో శ్రీ శ్రీ మల్లన్న ఆలయంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విగ్ర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. గూడ సంతోష్. నర్సింగ్. ప్రేమ్. ఆలయ కమిటీ సభ్యులు, సుజిత్ కుమార్. కిషన్. భాస్కర్. ఎలంధర్. సురేష్. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తెలిపారు. ఆదివారం ముస్తాబాద్ గ్రామంలోని మండలేశ్వర స్వామి టెంపుల్ దగ్గర 45 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక మగ వ్యక్తి వర్షానికి తడిసి, వణుకుతూ మాట్లాడలేని స్థితిలో ఉండగా, అతన్ని గమనించిన స్థానికులు పోలీస్ వారికీ సమాచారం ఇచ్చారని తెలిపారు. దీంతో వెంటనే అతన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుడు సన్నగా, ఛామన ఛాయ రంగులో ఉన్నాడని, కుడి చెంపపై పుట్టుమచ్చ కలిగి ఉన్నాడని, కొద్దిగా బట్ట తల ఉందని తెలిపారు. మృతునిపై నలుపు రంగు డ్రాయర్ (షార్ట్) మాత్రమే కలిగి ఉన్నాడని పేర్కొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్. సాబీర్ పాషా

*** 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ పాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్ష్యంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానింతులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి, కార్మిక ఉధ్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు. 1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సం. పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపీ రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 లో కొత్తగూడెం పెట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009 2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు. 2017లో కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి ఎంపికయ్యారు. రెండో సారు మణుగూరు మహాసభల్లో, అశ్వారావుపేటలో జరిగిన 3వ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయుకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఇందులో భాగంగా పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.



## బోడుప్పల్ లో ఘనంగా బీరప్ప బోనాలు....

మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : బోడుప్పల్ మున్సిపల్ కార్పోరెషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో కురుమ సంఘం ఆద్వర్యంలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో ఓగ్గు కళాకారులు డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రావణ మాసంలో కురుమ సంప్రదాయమైన పసరు పిల్లలను అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ లో సంప్రదాయాలకు పుట్టినిల్లన్నారు. పిల్లపాపలు చల్లగుండాలని మొక్కులు తీర్చుకున్నారు. బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి రాము కురుమ, సారి కురుమ సానికె శశికుమార్ కురుమ, కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నె దర్మయ్య కురుమ, ప్రధాన కార్యదర్శి



మరాటి మల్లేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ మైల నర్సింహ్మ కురుమ, కాంగ్రెస్ యువ నాయకుడు జెన్నె రాజు కురుమ, బండ బీరప్ప కురుమ, జోగు మల్లయ్య కురుమ, బెల్లపూరి మధు కురుమ, మరాటి మత్స్యగిరి కురుమ, జోగు సుధాకర్ కురుమ, మాల్ల కృష్ణ కురుమ, బడికె సోములు కురుమ, వాసూరి యాదగిరి కురుమ, కాటం స్వామి కురుమ, నకిర్త సోములు కురుమ, సోమరాజ్ కురుమ, సానికె యాదగిరి కురుమ, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.



## కొమరం భీం కాలనీలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలను ప్రభుత్వం గుర్తించాలి

*** సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: చుంచుపల్లి మండలం కొమరం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలను గుర్తించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటూ కొమరం భీం కాలనీ ఏర్పాటు చేసుకున్న ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజల సమస్యలు అధ్యయనం చేశారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి పేదలు గుడిసెలు వేసుకుని ఎండ వాన చలి నీ లెక్కచేయకుండా ఇక్కడే నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపెద్ద తుఫానులు గాలి వానలు వచ్చినప్పటికీ వేసవికాలంలో విపరీతమైన ఎండలు సైతం లెక్కచేయకుండా తమ ప్రాణం కంటే భూమి మాకు ఆత్మగౌరవం ఇస్తుందని నమ్మకంతో ఇక్కడే నివాసం ఉంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వానికి కొమరం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న ప్రతి పేద కుటుంబానికి స్థలం మంజూరు చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మంచినీరు రోడ్లు డ్రైనేజీ కరెంటు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కొమరం భీం కాలనీ పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పక్క ఇంటి నిర్మాణం చేపట్టే వరకు సిపిఎం అండగా ఉంటుందని వారి తరపున పోరాటాలు చేస్తామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే కొమరం భీం కాలనీని గుర్తించి అక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు దక్కేవరకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు నందిపాటి రమేష్, కోట బాలకృష్ణ, సిద్దిల రాములు, రఘు, నాగదుర్గ, రుహీనా, జ్యోతి, రామకోటమ్మ, అరుణ, నిహారిక, రాంబాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను కోట్లాది రూపాయాల నిధులతో అభివృద్ధి పరిచాం

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను కోట్లాది రూపాయాల నిధులతో అభివృద్ధిపరిచామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ బ్యాంక్ కాలనీ కాలనీ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, డివైడర్లను మరమ్మత్తు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ మున్సిపాలిటీలు, జీహెచ్ఎంసీ ప్రాంతాలలోని అన్నీ కాలనీలను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధిపరిచామన్నారు. బ్యాంక్ కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కిట్టు, ఆనంద్, ప్రవీణ్, అభిలాష్, కెవిఆర్, రామభద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- దరిపల్లి ప్రవీణ్ కుమార్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఏర్పాటు కోసం కోకన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని, బీసీబి నుంచి బీసీఏ లో చేర్చాలని, పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటును శుక్రవారం ఆగస్ట్ 1వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామన్నారు. అధిక సంఖ్యలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీలో సభ్యులుగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరి డిసిఎం ఆంజనేయులు, చినగారి బలరాం, సత్యనారాయణ, గుమ్మడల్లి భాస్కర్, సిలివేరు శ్రీనివాస్, చిన్న కొండూరు మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ళ చంద్రయ్య, తీగుళ్ల నరసింహ, సిలివేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



ప్రజాస్ఫూర్తి, కాప్రా :కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిపురి కాలనీకి చెందిన రేణుకుంట దుర్గాప్రసాద్ (36) అనే వ్యక్తి అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. ఈవెంట్స్ నిర్వహణలో పనిచేస్తున్న ఆయన ఈ నెల 25 న సాయంత్రం 4 గంటల సమయంలో తన నివాసం నుండి కాచిగూడలోని తన కార్యాలయం ఆర్ డి ప్రో ఈవెంట్స్ కు వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు తెలియజేసి బయలుదేరాడు. అనంతరం ఆయన ఇంటికి తిరిగి రాలేదు. మరుసటి రోజు కూడా దుర్గాప్రసాద్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు జి పి ఎస్ ట్రాకర్ ద్వారా లొకేషన్ తెలుసుకునే ప్రయత్నం చేశారు. ట్రాకర్ సూచనల ప్రకారం, అతని చివరి లొకేషన్ హైటెక్ సిటీలోని దుర్గం చెరువు వద్ద కనిపించింది. అయితే అక్కడికి వెళ్లి గాలించినప్పటికీ అతని ఆచూకీ దొరకలేదు. ఆత్మీయులు, స్నేహితులు, పొరుగువారు కలిసి వివిధ ప్రదేశాల్లో గాలించినప్పటికీ ఎటువంటి సమాచారం దొరకలేదు. దుర్గాప్రసాద్ సోదరుడు రేణుకుంట సాయి నరేష్ కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం..

- * రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
- * రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది...
- * ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.











ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు. భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం 110 ఎంఎం చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నాం, వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి, వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు. తీసుకోవాలన్నారు.ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ పాత మార్కెట్ కాంట బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ పాత మార్కెట్ కాంటలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలానే ఈ పండుగలు సామాజిక సమైక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, శివ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ లో ఘనంగా బోనాల పండుగ



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి :తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల ప్రశాంత్ నగర్ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను కాలనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు యాదగిరి యాదవ్, విష్ణుమూర్తి, శ్రీధర్ రెడ్డి అనిల్ రెడ్డి, వేణు, ప్రకాష్, రమేష్, ప్రభాకర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి,కిరణ్ లతోపాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మచ్చ కొండల్ గౌడ్‌కు ఎమ్మెల్యే బండారు ఆశీర్వాదం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాప్రా డివిజన్ మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కొండల్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ శాసన సభ్యులు బండారు లక్ష్మారెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రుద్దీన్, రేగళ్ల సతీష్ రెడ్డి, నంగునూరు మహేష్, ప్రవీణ్, కొప్పుల కుమార్, నవీన్ గౌడ్, కుమారస్వామి, గౌస్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్రానికి తగినంత యూరియా వెంటనే సరఫరా చేయాలి

- * వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- * రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలి
- * కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు యూరియా అందకపోవడం వల్ల తీవ్ర సంక్షోభం నెలకొనడంతో, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఖరీఫ్ పంటల సాగు ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో, ఆగస్టు 2025 నెలలో యూరియా వినియోగం 3 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ ఎం టి ఎస్)కు పైగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ రాసిన తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలన్నారు. ఇప్పటికే జూన్, జూలై నెలల్లో యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 1.16 కోట్ల ఎకరాల పంటలలో ముఖ్యంగా వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం వద్ద 1.45 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే మిగిలి ఉండగా, ఏప్రిల్ నుండి జూలై 2025 మధ్య కాలంలో 2.37 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు నమోదైనట్టు తెలిపారు. ఈ లోటు వల్ల సాగు ప్రక్రియకు అంతరాయమయి పంట దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, అవసరమైన యూరియాను సమయానికి సరఫరా చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఇప్పటివరకు అందించిన సహాయానికి కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతులకు మద్దతుగా మరింత సహకారం అందించాలని లేఖలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- * జై జవాన్ కాలనీ పార్కులో హరితహారం కార్యక్రమం

ప్రజాస్ఫూర్తి, కాప్రా : పర్యావరణ పరిరక్షణకు లయన్స్ క్లబ్బులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇమ్మిడిశెట్టి రామానుజం అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్, జై జవాన్ కాలనీ పార్క్ నెంబర్ 3లో భాగ్యనగర్ గ్రీన్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్ఐ నిర్మల వెంకన్న, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, లయన్ మహంకాళి నరసింహ చారి, కార్యదర్శి విష్ణు సాయి ప్రసాద్, కోశాధికారి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు నారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ హరితహారం కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ శానిటేషన్ సిబ్బందికి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ నల్ల పోచమ్మ బోనాల జాతర



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : గాజులరామారం సర్కిల్ రావి నారాయణరెడ్డి నగర్ లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో. శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ నల్ల పోచమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భముగా భక్తులు సమర్పించిన వడిబియ్యాన్ని. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు. సాతాల గోపాల్. ఉపాధ్యక్షులు. కే పరమేష్. అడ్వైజర్. కే గోపి. కోశాధికారి. ఐ గంగాధర్ రావు. ఎస్ ప్రసాద్. యోగేశ్వరరావు. సిహెచ్ రాజు. ఎం రాజు. ముఖలింగం. తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పరిష్కరిస్తా

- * జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పరిష్కరిస్తానని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని న్యూ రాజీవ్ గాంధీనగర్,వాంబే కాలనీ,లలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానికులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులను దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులను మంజీరానీటి పైపులైన్లు త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల అధ్యక్షులు గణేష్,సాయిలు యాదవ్, మురళి,శ్యామ్,మౌనిక,శంకర్,సునీల్ రెడ్డి,సంపత్ రెడ్డి,బస్తి వాసులు పాల్గొన్నారు.

# పి.జె.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్క నాగరాజుకు "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డు

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : పి.జె.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ. వై.యస్.) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజ్ కు "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డు దక్కింది. ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని దస్‌పల్లా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో, పి.జె. ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, కర్కనాగరాజ్‌ను ప్రతిష్టాత్మకమైన "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డుతో సత్కరించారు. కూకట్ పల్లి నియోజకవర్గం,మూసాపేట్ ప్రాంతానికి చెందిన కర్కనాగరాజుకు సామాజిక సేవా రంగంలో ఆదర్శప్రాయమైన కృషికి అనెలిప్ గ్రూప్ ఈ విశిష్ట గుర్తింపును ప్రదానం చేసింది. ప్రముఖ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, మీడియా సిబ్బంది సమక్షంలో అనెలిప్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, సిద్ధన్నకోలా శివకుమార్ స్వామి మహారాజ్, ప్రఖ్యాత విద్యావేత్త మల్లా రామునాయుడు చేతుల మీదుగా కర్క నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు. భారతదేశం అంతటా వివిధ నగరాల నుండి వివిధ రంగాలలో గణనీయమైన ప్రభావాన్ని చూపిన 60 మంది అత్యుత్తమ వ్యక్తులలో కర్కనాగరాజ్ ఎంపికయ్యారు. ఈ గౌరవం సామాజిక సంక్షేమం పట్ల, అణగారిన వర్గాల అభ్యున్నతి పట్ల, అట్టడుగు వర్గాల అభివృద్ధి కార్యక్రమాల




పట్ల ఆయన అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. కర్కనాగరాజ్ మాట్లాడుతూ ఈ గుర్తింపుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమానమైన, సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తూనే ఉండాలనే తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ అవార్డు కేవలం వ్యక్తిగత విజయం కాదు, నాతో పాటు ఈ ప్రయాణంలో నడిచిన చాలా మంది వ్యక్తుల ప్రతిబింబం నా సహోద్యోగులు, మార్గదర్శకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు. ప్రతి ఒక్కరూ నా అభివృద్ధికి తమదైన రీతిలో దోహదపడ్డారన్నారు. కష్టపడటం, నిజాయితీ,ఒకరి విలువలకు కట్టుబడి ఉండటం విజయాన్ని నిజంగా నిర్వచించేవని నేను ఎల్లప్పుడూ నమ్ముతాను. ఈ క్షణం పట్టుదల ఎప్పుడూ గుర్తించబడదని నాకు గుర్తు చేస్తుందన్నారు. మంచి కోసం ప్రయత్నిస్తూనే ఉండటానికి ప్రేరేపిస్తుందన్నారు.

## వైభవంగా అమ్మవారి ఫలహర బండి ఉరేగింపు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో గల శ్రీ శ్రీ పోచమ్మ, శ్రీ శ్రీ రధమ్మా అమ్మవార్ల బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర చిప్ విప్, శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు సుఖః సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అన్నప్రసాదం స్వీకరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) అందిస్తున్న అన్నప్రసాదం ఎంతో శుచిగా, రుచిగా ఉందని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఆదివారం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుతో కలిసి వెంకయ్యనాయుడు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటించారు. అన్నప్రసాదాలు బాగున్నాయని భక్తులు ఆయన వద్ద ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. శ్రీవారి సేవకులుగా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందిస్తుండటం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి

- * సహాయ సహకారాలను ఎల్లవేళలా ఉంటాయి
- * పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి నా వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలో ఉంటాయని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో హోప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోఫ్ ఆఫ్ హాంగర్ ఉచిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజల పిల్లలకు ఉచితంగా మంచి నాణ్యమైన ఇంగ్లీష్ విద్య ను అందించడానికి హోఫ్ ఆఫ్ హాంగర్ ఉచిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు కు కృషి చేసిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చుట్టూ పక్క పరిసర ప్రాంత విద్యార్థులు ఈ చక్కటి సదాఅవకాశం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద విద్యార్థులకు ఎంతగానో



ఉపయోగపడుతుంది అన్నారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్‌మాధ్యం లో బోధన కలదు అని,హోప్ ఆ హాంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఆఫ్ హాంగర్ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య, హోప్ ఆఫ్ హాంగర్ సభ్యులు వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు,, మిరయ్య, నాయకులు ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్, శివరాజు గౌడ్, పోతుల రాజేందర్, అనిల్, చంద్రమోహన్ సాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన దేవాలయ కమిటీ





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ముదిరాజుల కులదేవత శ్రీ పెద్దమ్మ తల్లి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నెల 31వ తేదీన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా చౌటుప్పల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, శ్రీ ఆది మహావిష్ణువు దేవస్థానం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డిలకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు జిన్నమొని రామకృష్ణ, కానుగు జంగయ్య, కానుగు యాదయ్య, గట్టు సుధాకర్, చింతల్ నరసింహ, గట్టు మల్లేష్, గట్టు లింగస్వామి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, దోనూరి జంగారెడ్డి, కొండ విజయ్, పాక రాము తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతంతో భాధపడుతున్న మహిళకు డైపర్స్ అందజేత



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి ) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ లో పక్షవాతంతో భాధపడుతున్న మహిళకు హెల్పింగ్ హర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మున్సిపల్ వార్డు ప్లానింగ్ కార్యదర్శి మహేష్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆదివారం నెల సరిపడా డైపర్స్ అందజేశారు. హెల్పింగ్ హర్ట్స్ సొసైటీ ప్రెసిడెంట్ తూటే విజయ్ కుమార్ తరుపున మహేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోకా చక్ర వితంతుల, వికలాంగుల సంఘము ప్రెసిడెంట్ ఏసుబాబు, రమ, హెల్పింగ్ హర్ట్స్ సొసైటీ కోశాధికారి మైస దేవి, రమ, చారీ, పాల్గొన్నారు



## కాలనీ అభివృద్ధికి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాటుపడాలి

- * వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కాలనీ అభివృద్ధికి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాటుపడాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఆదివారం వివేకానంద నగర్ డివిజన్‌లోని శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీ ప్రెసిడెంట్ కె. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎస్.ఎల్.ఎన్. రెడ్డి, కోశాధికారి ఏ. కిషోర్, అడ్వైజర్ సత్తయ్య లకు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్లు కె. మురళి మోహన్, ఎం. ప్రవీణ్ కుమార్, కె. మురళి గౌడ్, కమిటీ సభ్యులు మురళీకృష్ణ, బి. నవీన్ కుమార్, నరసింహ చారి, కె. మహేష్, ప్రవీణ్, కె. ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో అక్రమాలు.. బాధ్యులపై చర్యలకు మంత్రి ఆదేశం

అమరావతి: అనకాపల్లిలోని ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రిలో 2020లో జరిగిన అక్రమాలకు సంబంధించి 22 మంది డాక్టర్లు, నర్సులపై విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆ ఏడాది ఫిబ్రవరిలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టగా అవినీతి బయటపడింది. ఆ కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న మంత్రి సత్యకుమార్.. చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రిలో ఇన్ పేషంట్లపై తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని సరిగా చూపించకపోవడం, అవినీతి, పాలనా వైఫల్యాలు, పర్యవేక్షణ లోపాలు ఉన్నట్లు ఏసీబీ తమ నివేదికలో పేర్కొంది. దీంతో




డీసీహెచ్ఎస్‌తోపాటు మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై తక్షణమే విచారణ చేపట్టాలని, ఏసీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రి వ్యాఖ్యలు

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. ఈ పథకం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర అధికారులు, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉచిత బస్సు ప్రయాణ పథకాలపై అధ్యయనం చేయడానికి తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లో పర్యటించారు. చివరికి ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని ఏపీలో ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ప్రకటించారు. తాజాగా మంత్రి అచ్చెన్నాయుడు ఈ అంశంపై ఒక ముఖ్యమైన విషయాన్ని వెల్లడించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో





నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించబోతున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. మహిళలు రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించేలా ఈ పథకం రూపొందించామని, ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఆటో డ్రైవర్లకు ఆగస్టు 15న ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అయితే, జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం వర్తిస్తుందని స్పష్టతనిచ్చారు.

## బీసీ హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?: వైకాపాకు మంత్రి సవిత సవాల్

అమరావతి: రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో సమస్యలంటూ సాక్షి పత్రికలో రాసిన వార్తలపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పందించారు. ఐదేళ్లలో జగన్ చేసిన తప్పులు కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లలో సమస్యలున్నాయని మూడు రోజులుగా ఆ పత్రికలో అడ్డగోలుగా రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల అభివృద్ధిని జగన్ విస్మరించి నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో తాము బీసీ హాస్టళ్లను అభివృద్ధి చేశామన్నారు. ''గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న పనులను, సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించింది. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలే సొంత నిధులతో హాస్టళ్లను అభివృద్ధి చేశారు. వైకాపా హయాంలో పెండింగ్‌లో పెట్టిన డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు, మరమ్మతుల బిల్లులు చెల్లించాం. పిల్లలకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు



పంపిణీ చేశాం. ఐదేళ్లపాటు బీసీ హాస్టళ్లను గాలికొదిలేసిన జగన్‌కు.. అధికారం కోల్పోగానే అవి గుర్తుకొచ్చాయా? హాస్టళ్లలో అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో చర్చించేందుకు సిద్ధం. వైకాపా నేతలు, జగన్‌కు నీతి, నిజాయతీ ఉంటే అభివృద్ధిపై చర్చించేందుకు ముందుకు రావాలి''అని మంత్రి సవిత సవాల్ విసిరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రుల సమీక్ష

పాల్వంచ: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. అధికారులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. జిల్లాలో వర్షాల పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తలెత్తుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలను సిద్ధం చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ సన్నద్ధంగా ఉండాలని.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాలు, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని.. ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తికావాలన్నారు.



## సీఎం రమేశ్ అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలి: ఆది శ్రీనివాస్



హైదరాబాద్: తెలంగాణ పదాన్ని పార్టీ నుంచి తీసి భారత రాష్ట్ర సమితిగా మార్చుకున్నప్పుడే రాష్ట్రంతో ఆ పార్టీకి బంధం తెగిపోయిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రాన్నిచ్చిన సోనియా గాంధీ వద్ద తెరాస (ఇప్పటి భారత రాష్ట్ర సమితి)ను విలీనం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని, పదేళ్లు అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్ వ్యాపారులకే కాంట్రాక్టులు ఇచ్చారని విమర్శించారు. ''కేటీఆర్.. పార్టీ విలీనం కోసం భాజపా ఎంపీ సీఎం రమేశ్ ఇంటికి మీరు వెళ్లారా? లేదా? కవితపై ఉన్న ఈడీ, సీబీఐ కేసులు కొట్టివేస్తే భాజపాలో భారత రాష్ట్ర సమితిని విలీనం చేస్తామని చెప్పారా లేదా? భారత రాష్ట్ర సమితి ఒక అవినీతి పార్టీ అని.. ఆ పార్టీ విలీనం వద్దంటే వద్దని భాజపా పెద్దలు అన్న మాట వాస్తవమా కాదా?మీరు సమాధానం చెప్పాలి. కొన్ని సామాజిక వర్గాలను కూడా మీరు తిట్టినట్లు సీఎం రమేశ్ చెప్పారు. విషయాన్ని పక్కదారి పట్టించకుండా ధైర్యం ఉంటే సీఎం రమేశ్‌కు సమాధానం చెప్పాలి. కేటీఆర్ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనించాలి''అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## దంపతులను నమ్మించి మోసం..
# డాక్టర్ నమ్రత అసలు సరోగసీ చేయలేదు: డీసీపీ

హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఆ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరిందని చెప్పారు. టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వ్యవహారంపై ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలు విషయాలను డీసీపీ వెల్లడించారు. సంతానం కలగని దంపతులను ఆస్పత్రి నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత మోసగించారని చెప్పారు. ''సంతానం కలగకపోవడంతో రాజస్థాన్‌కు చెందిన దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు వెళ్లారు. దంపతులకు డాక్టర్ నమ్రత పలు పరీక్షలు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని.. సరోగసీ ద్వారా పొందవచ్చని చెప్పారు. రూ.30లక్షలు ఖర్చు అవుతుందన్నారు. సరోగసీ కోసం విశాఖకు చెందిన దంపతులను ఒప్పించానని నమ్రత చెప్పారు. వారు రూ.5లక్షలు అడిగారని తెలిపారు. దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నామన్నారు. విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్ అని చూపించారు.



**అనుమానంతో డీఎన్ఏ టెస్టు చేస్తే..**

కొన్నాళ్ల తర్వాత విశాఖ ఆస్పత్రిలో ఓ బాబును దంపతులకు ఇచ్చారు. సరోగసీకి అంగీకరించిన మహిళ అదనంగా డబ్బు అడుగుతున్నారన్నారు. డాక్టర్ అడిగిన అదనపు డబ్బులు కూడా దంపతులు ఇచ్చారు. ఈ కేసులో నమ్రత అసలు సరోగసీ చేయలేదు. శిశువు వద్దనుకున్న అస్సాంకు చెందిన ఒక మహిళకు రూ.90వేలు చెల్లించారు. ఆమెకు శిశువు పుట్టగానే తీసుకున్నారు. ఆ తర్వాత దంపతులకు అనుమానం వచ్చింది. దీంతో డీఎన్ఏ టెస్టు చేయించారు. ఈ క్రమంలో శిశువు ఆ దంపతులకు చెందినది కాదని తేలింది.

**డాక్టర్, సిబ్బంది సరైన నిపుణులు కాదు**

సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు చాలా నిబంధనలు ఉల్లంఘించారు. ఆ ఆస్పత్రికి సరైన అనుమతులు లేవు.. చాలా ఫిర్యాదులు కూడా ఉన్నాయి. డాక్టర్, సిబ్బంది ఎవరూ సరైన నిపుణులు కాదు. ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్‌కు 2021లోనే గడువు తీరింది. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారు. దీనిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. అందుకే ఆస్పత్రిని మూసివేస్తున్నట్లు కోర్టుకు చెప్పారు. ఆస్పత్రిని చాటుమాటుగా నిర్వహిస్తున్నందున అధికారులు గుర్తించలేకపోయారు. ఇది సరోగసీ కాదు.. చైల్డ్ ట్రాఫికింగ్. న్యాయవాదినని చెప్పుకొని నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశాం. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేశాం'' అని డీసీపీ రష్మీ పెరుమాళ్ వివరించారు.

## అన్నీ ఆలోచించే భాజపాకు రాజీనామా చేశా: ఎమ్మెల్యే రాజాసింగ్



హైదరాబాద్: తాను అన్నీ ఆలోచించే భాజపాకు రాజీనామా చేశానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. భాజపాలో తిరిగి చేరేందుకు తాను ప్రయత్నిస్తున్నట్లు.. కార్యకర్తల బృందాన్ని రాష్ట్ర కార్యాలయానికి పంపినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ''నా రాజీనామా వెనుక ఏ కుట్రా లేదు. ఎవరితో పార్టీకి నష్టం జరిగిందో అధిష్ఠానానికి చెప్పాలనుకున్నా. లక్షలాది మంది భాజపా కార్యకర్తలు పార్టీ కోసం జీవితాలను త్యాగం చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా నాకు ఫోన్ చేయలేదు. ఆయన ఫోన్ చేసేంత పెద్దవాడిని నేను కాదు. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఒక ఫైటర్ కావాలి'' అని రాజాసింగ్ అన్నారు.

## మాపై కోపముంటే జైల్లో పెట్టండి..
# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు: హరీశ్‌రావు




నాగర్‌కర్నూల్: ''సీఎం రేవంత్‌రెడ్డి.. మాపై కోపం ఉంటే జైల్లో పెట్టండి.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు''అని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆదివారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. సాంబార్‌లో కూడా పురుగులు వస్తున్నాయని విద్యార్థినులు చెబుతున్నారన్నారు. ''గురుకులాల్లో మెనూ ప్రకారం తిండి పెట్టట్లేదు. రేవంత్‌రెడ్డి నుంచి మాటలు కాదు.. చేతలు కావాలి. ఈ సారి కలుషిత ఆహారం కేసులు వస్తే చర్యలు తీసుకుంటానని సీఎం అన్నారు. సీఎం మాటలు అధికారులు వినట్లేదా? దిల్లీకి వెళ్లడానికి ఆయనకు సమయం ఉంటుంది. విద్యార్థుల సమస్యలపై చర్చించడానికి లేదా? ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చించాలి. మానవహక్కుల కమిషన్, హైకోర్టు ఈ ఘటనల్ని సుమోటోగా తీసుకోవాలి. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది''అని హరీశ్‌రావు అన్నారు.

## తెలంగాణలో భాజపా ఒంటరిగానే పోటీ : రామచందర్‌రావు



హైదరాబాద్: తెలంగాణలో భాజపా ఎప్పటికీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సింగిల్‌గానే బరిలో ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల అనారోగ్య పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. హాస్టళ్లలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం లేదని.. కలుషిత ఆహార ఘటనలపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సూర్యాపేటలో బంగారం చోరీ ఘటన.. మహిళ అరెస్ట్




సూర్యాపేట (నేర విభాగం): ఈనెల 21న సూర్యాపేటలో జరిగిన బంగారం చోరీ ఘటనలో ఒకరిని అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. సూర్యాపేటలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. ''జ్యువెలరీ షాపులో ఐదుగురు నిందితులు 2.05కిలోల బంగారం చోరీ చేసినట్లు గుర్తించాం. వీరిలో ముగ్గురు నేపాల్ దేశస్థులు. ఇద్దరు ఝార్ఖండ్‌కు చెందిన వారు. నిందితులు షాపునకు సమీపంలో ఇల్లు అద్దెకు తీసుకొని రెక్కీ నిర్వహించారు. ఈ కేసులో ఓ మహిళను అరెస్ట్ చేశాం. ఆమె నుంచి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నాం. నిందితుల చోరీకి ఆ మహిళ సహకరించింది. చోరీ చేసిన బంగారం హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తూ సూర్యాపేట బస్టాండ్‌లో ఆమె పట్టుబడింది. నిందితులను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం'' అని ఎస్పీ తెలిపారు.

## యాదగిరిగుట్ట నరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

యాదగిరిగుట్ట: శ్రావణ మాసం తొలి ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. వేకువజాము నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రసాద విక్రయ శాల, కొండకింద సత్యనారాయణ స్వామి వ్రత మండపం, లక్ష్మీ పుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. స్వామివారి ధర్మ దర్శనానికి గంట సమయం, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పడుతోంది.





## ఎయిర్ పోర్టుకు రాణి రుద్రమ దేవి పేరు పెట్టాలి.. లేదంటే పోరాటమే

**: ఎమ్మెల్సీ కవిత డిమాండ్**



వరంగల్‌లో రాబోతున్న ఎయిర్ పోర్ట్ కి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ కవిత హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టుకు రాణి రుద్రమ దేవి పేరు పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఓరుగల్లు ప్రజలు ఈ డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న బస్టాండ్ నిర్మించినా.. రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ వంటి గాంధీ పేర్లు పెట్టి మన తెలంగాణ సంస్కృతిని వెనక్కి నెట్టే ప్రయత్నం చేస్తారని విమర్శించారు. రాణి రుద్రమ దేవి పేరు పెట్టే వరకు ఊరుకోవద్దని అన్నారు. దీనిపై తెలంగాణ జాగృతి పోరాటం చేస్తాదని, ఈ విషయంపై సంబంధిత కేంద్ర మంత్రికి లేఖ రాయబోతున్నట్లు చెప్పుకొచ్చారు. ఇక, వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులకిచ్చిన రూ. 2లక్షల రుణమాఫీ హామీని కాంగ్రెస్ సర్కార్ నీరుగార్చిందన్నారు. రైతు డిక్లరేషన్ ఫుల్ ఫిల్ కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు ఓటు వేశారని, అలాంటి రైతులను నిండా ముంచిన ప్రభుత్వం ఇప్పుడు నడుస్తోందని మండిపడ్డారు. కౌలు రైతులకు ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైంది ? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి కౌలు రైతుల గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం ఇటీవల రైతు భరోసా ఇచ్చారని తెలిపారు. రైతు భరోసా కూడా ఇచ్చిన హామీ ప్రకారం ఇవ్వడం లేదని, రూ.15 వేలు అని చెప్పి.. రూ.12 వేలు ఇచ్చారని వివరించారు.

## పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు..



**న్యూఢిల్లీ:** వందే భారత్ స్లీపర్ రైళ్లలో సాధారణ రైళ్లలో ఇంకా అందుబాటులో లేని అనేక ఫీచర్లు ఉంటాయి. ఈ రైళ్లలో ఆటోమేటిక్ డోర్లు ఉంటాయి. అంటే, రైలు ఆగి స్టార్ట్ అయినప్పుడు తలుపులు ఆటోమేటిక్‌గా తెరుచుకుని మూసుకుపోతాయి.. భారతీయ రైల్వేలు ఇప్పుడు రైల్వే ప్రయాణికులకు మరో పెద్ద సౌకర్యాన్ని అందించడానికి సన్నాహాలు చేస్తోంది. త్వరలో దేశంలో వందే భారత్ స్లీపర్ రైళ్లు నడుస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ రైళ్లను సుదూర, మధ్యస్థ దూర ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, వేగంగా, ఆధునికంగా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఇప్పుడు ప్రయాణికులకు గొప్ప సౌకర్యాలు లభించడమే కాకుండా ప్రయాణ అనుభవం కూడా పూర్తిగా కొత్తగా, మెరుగ్గా ఉంటుంది.

వందే భారత్ స్లీపర్ రైళ్లలో సాధారణ రైళ్లలో ఇంకా అందుబాటులో లేని అనేక ఫీచర్లు ఉంటాయి. ఈ రైళ్లలో ఆటోమేటిక్ డోర్లు ఉంటాయి. అంటే, రైలు ఆగి స్టార్ట్ అయినప్పుడు తలుపులు ఆటోమేటిక్‌గా తెరుచుకుని మూసుకుపోతాయి. బెర్తులు అంటే స్లీపింగ్ సీట్లు చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రయాణికులకు ఆన్-బోర్డ్ వై-ఫై సౌకర్యం కూడా ఉంటుంది. రైలు డిజైన్ విమానం లాగా ఉంటుంది. ఇది ప్రయాణికులకు ప్రయాణ సమయంలో శాంతి, భద్రత, సౌలభ్యం మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది సెమీ-హై-స్పీడ్ రైలు అవుతుంది. ఇది వేగంగానే ఉంటుంది. కుదుపుల అనుభూతి తక్కువగా ఉంటుంది.

వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కేందుకు సిద్ధంగా ఉందని, త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి రానుందని రైల్వే మంత్రి శుక్రవారం రాజ్యసభకు తెలిపారు. ఈ రైలు మొదటి నమూనా సిద్ధం చేసిందని, దాని ఫీల్డ్ ట్రయల్ కూడా విజయవంతమైందని ఆయన తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు రూపకల్పన ఇప్పుడు పూర్తిగా ఖరారు చేసినట్లు రైల్వే మంత్రి తెలిపారు. ప్రస్తుతం 10 రైళ్లు తయారీ ప్రక్రియలో ఉన్నాయి. వీటితో పాటు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో మరో 50 రైళ్లు ఉత్పత్తి అవుతున్నట్లు చెప్పారు. అదే సమయంలో మొత్తం 200 వందే భారత్ స్లీపర్ రైళ్ల తయారీకి వివిధ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చినట్లు చెప్పారు. వీటిలో 'కైనెట్ రైల్వే సొల్యూషన్స్ లిమిటెడ్' అనే కంపెనీకి 16 కోచ్‌లతో 120 రైళ్లను తయారు చేసే బాధ్యతను అప్పగించారు. అయితే, ఈ ఒప్పందాన్ని 24 కోచ్‌లతో 80 రైళ్లకు మార్చారా అని తృణమూల్ ఎంపీ సాకేత్ గోఖలే ప్రశ్న లేవనెత్తారు. దీనిపై మంత్రి కూడా స్పష్టత ఇచ్చారు. మరియు నిర్దేశించిన నిబంధనల ప్రకారం.. అన్ని మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే కొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లు దేశంలో రైలు ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి.

## మార్క్ మామతో జతకట్టిన మాస్టర్ మైండ్




**న్యూఢిల్లీ:** చాట్‌జీపీటీ సహ-సృష్టికర్త షెంగ్జియా జావో మెటా సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌కు ప్రధాన శాస్త్రవేత్తగా నియమితులయ్యారు. ఇది మెటా ఏఐ పరిశోధనలకు ఊతం ఇస్తుంది. జావో రాకతో మెటా "కంప్లీట్ జనరల్ ఇంటెలిజెన్స్" అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇది ఓపెన్ సోర్స్‌గా విడుదల చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఏఐ యుగం మొదలైన తర్వాత మారుమోగిపోయిన పేరు చాట్ జీపీటీ. అది చేస్తున్న చిన్నపాటి పనులకే ఆశ్చర్యపోతుంటే.. భవిష్యత్తులో అది ఊహించని విధంగా పనిచేస్తుందని టెక్ నిపుణులు అంటున్నారు. అయితే సోషల్ మీడియాలో రారాజుగా ఉన్న మెటా అధినేత మార్క్ జూకర్‌బర్గ్ సైతం ఏఐదే భవిష్యత్తు అని అర్థం చేసుకున్నాడు. మెటా ఏఐని కూడా లాంచ్ చేశాడు. దాన్ని మరింత తీర్చిదిద్దేందుకు ఓ మాస్టర్ మైండ్‌ను తన కంపెనీలోకి తీసుకొచ్చాడు. అతనెవరో కాదు చాట్ జీపీటీ కో క్రియేటర్ షెంగ్జియా జావో. ఇతను తాజాగా మెటా ప్లాట్‌ఫామ్స్ సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌కు చీఫ్ సైంటిస్ట్‌గా నియమితుడయ్యాడు.

ఈ పాత్రలో షెంగ్జియా నాతో, అలెక్స్‌తో నేరుగా కలిసి మా కొత్త ల్యాబ్ కోసం పరిశోధన ఎజెండా, శాస్త్రీయ దిశను నిర్దేశిస్తారు అని జుకర్‌బర్గ్ థ్రెడ్స్ పోస్ట్‌లో మెటా చీఫ్ ఆఫీసర్ అలెగ్జాండర్ వాంగ్‌ను ప్రస్తావిస్తూ పేర్కొన్నాడు. మాజీ పరిశోధన శాస్త్రవేత్త అయిన జావో, అనేక మినీ మోడళ్లను సహ-సృష్టికర్తగా ఉన్నాడు.

ఇటీవలి వారాల్లో ఓపెన్‌ఏఐ నుండి మెటాకు మారిన అనేక మంది పరిశోధకులలో ఆయన ఒకరు, అధునాతన అంతరాన్ని తగ్గించడానికి జుకర్‌బర్గ్ ప్రత్యర్థుల నుండి దూకుడుగా నియామకాలు తీసుకుంటున్నందున విస్తృత ప్రతిభ ఆయుధ పోటీలో భాగంగా మారింది. మెటా అగ్రశ్రేణి పరిశోధకులను ఆకర్షించడానికి సిలికాన్ వ్యాలీ అత్యంత లాభదాయకమైన వేతన ప్యాకేజీలు, అద్భుతమైన స్టార్టప్ ఒప్పందాలను అందిస్తోంది. ఈ వ్యూహం దాని లామా 4 మోడల్ పేలవమైన పనితీరును అనుసరిస్తుంది.

మెటా తన లామా మోడల్స్, దీర్ఘకాలిక కృత్రిమ జనరల్ ఇంటెలిజెన్స్ ఆశయాలపై పనిని ఏకీకృతం చేయడానికి ఇటీవల సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌ను ప్రారంభించింది. డీప్ లెర్నింగ్ మార్గదర్శకుడు యాన్ లెకున్ నేతృత్వంలోని మెటా స్థాపించబడిన పరిశోధన విభాగం నుండి విడిగా పనిచేసే ల్యాబ్‌కు జావో సహ వ్యవస్థాపకుడు.

## దిగి వస్తున్న బంగారం ధరలు..



**న్యూఢిల్లీ:** బంగారం ధరలు మళ్లీ దిగి వస్తున్నాయి. గత నాలుగైదు రోజులుగా బంగారం ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. ఇది వరకు తులం బంగారం ధర కొనాలంటేనే లక్ష రూపాయలకుపైగా చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు లక్ష రూపాయలకు దిగువన కొనసాగుతోంది. తాజాగా జూలై 27వ తేదీన ఉదయం 6 గంటల సమయానికి ధరలను పరిశీలిస్తే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,930 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91600 వద్ద ఉంది. ఇక 18 క్యారెట్ల పది గ్రాముల ధర 74,950 రూపాయలు ఉంది. ఇక వెండి ధర 1,16,000 రూపాయల వద్ద ఉంది.

### ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99,930 ఉండగా, 22 క్యారెట్ల ధర 91,600 ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 10,0080 ఉండగా, 22 క్యారెట్ల ధర 91,750 ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99,930 ఉండగా, 22 క్యారెట్ల ధర 91,600 విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99,930 ఉండగా, 22 క్యారెట్ల ధర 91,600, చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99,930 ఉండగా, 22 క్యారెట్ల ధర 91,600, బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99,930 ఉండగా, 22 క్యారెట్ల ధర 91,600, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజంతా ఇదే ధరలు ఉంటాయన్న గ్యారంటి ఉండదు. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. మీరు బంగారం కొనే ముందు ఆయా ధరలను చెక్ చేసుకోవడం మంచిది.

# గిల్, జడేజా, సుందర్ సెంచరీలతో
# టీమిండియా అద్భుతం..

**నాలుగో టెస్టు డ్రా**
**ముగిసిన ఓల్డ్ ట్రాఫర్డ్ టెస్టు**
**రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 425 పరుగులు చేసిన టీమిండియా**
**గిల్ 103 పరుగులు, కేఎల్ రాహుల్ 90 పరుగులతో కీలక ఇన్నింగ్స్ లు**
**అజేయ సెంచరీలతో అదరగొట్టిన జడేజా, సుందర్**
**ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లిన భారత బ్యాటర్లు**



**మాంచెస్టర్:** టీమిండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన నాలుగో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఒకానొక దశలో ఓటమి తప్పదనుకున్న టీమిండియా... కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సాధించిన అద్భుత శతకాలు, కేఎల్ రాహుల్ కీలక ఇన్నింగ్స్ సాయంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించగలిగింది. తద్వారా సిరీస్ సమం చేసేందుకు ఆశలు సజీవంగా నిలుపుకుంది.

భారత్ రెండో ఇన్నింగ్స్... పోరాడిన బ్యాటర్లు

నిన్న నాలుగో రోజు ఆటలో 311 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (0), సాయి సుదర్శన్ (0) పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరారు. దీంతో భారత్ 0 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103) కేఎల్ రాహుల్ (90) తో కలిసి మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. గిల్ అద్భుత సెంచరీ సాధించగా, రాహుల్ కూడా చక్కటి బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. రాహుల్ 90 పరుగుల వద్ద ఔటైన తర్వాత, గిల్ కూడా 103 పరుగుల వద్ద జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు.

అయితే, అనంతరం క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్ (101 నాటౌట్), రవీంద్ర జడేజా (107 నాటౌట్) వీరోచిత పోరాటం చేశారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు అజేయంగా 203 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లారు. సుందర్, జడేజా ఇద్దరూ అద్భుత సెంచరీలు సాధించి భారత జట్టును సురక్షితమైన స్థితికి చేర్చారు. ఐదో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 425 పరుగులు చేసింది. ఇంగ్లండ్‌కు మరో 6 వికెట్లు అవసరం కాగా, భారత్ భారీ ఆధిక్యాన్ని సాధించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ఈ మ్యాచ్ డ్రా కావడంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంలో కొనసాగుతుంది. చివరిదైన ఐదో టెస్టు జూలై 31 నుంచి లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రారంభమవుతుంది.

మాంచెస్టర్‌లో జూలై 23 నుంచి జూలై 27 వరకు జరిగిన ఈ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

### భారత్ తొలి ఇన్నింగ్స్:

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (58), సాయి సుదర్శన్ (61), రిషబ్ పంత్ (54) అర్ధ సెంచరీలు సాధించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ ఐదు వికెట్లు తీసి భారత్‌ను కట్టడి చేశాడు.

### ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్:

జో రూట్ (150), కెప్టెన్ బెన్ స్టోక్స్ (141) సెంచరీలతో చెలరేగారు. జాక్ క్రాలీ (84), బెన్ డకెట్ (94) కూడా రాణించడంతో ఇంగ్లండ్ ఏకంగా 669 పరుగులు చేసింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు పడగొట్టగా, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో 2 వికెట్లు సాధించారు. దీంతో ఇంగ్లండ్‌కు 311 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

## రెండొందలు కొట్టినా తప్పని ఓటమి..

**సిరీస్‌తో పాటు పరువూ గోవిందా..!**



**వెస్టిండీస్:** ప్రపంచ క్రికెట్‌లో వెస్టిండీస్ ఒకప్పుడు ఎంతో భయంకరపమైన జట్టు. హిట్టర్లతో, ఆల్‌రౌండర్లతో నిండిన విండీస్ రెండుపర్యాయాలు పొట్టి వరల్డ్ కప్ ఛాంపియన్ కూడా. అలాంటి టీమ్ ఇప్పుడు ఒక్కటంటే ఒక్క విజయం కోసం అపసోపాలు పడుతోంది. సిరీస్ పోతే పోయింది కనీసం ఒక్క మ్యాచ్ అయినా గెలిస్తే చాలు పరువు దక్కుతుంది అనే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా ధాటికి మూడు టీ20ల్లో మట్టికరిచిన షాయ్ హోప్ సేన నాలుగో పోరులోనూ చతికిలపడింది.

స్వదేశంలో ఏ జట్టైనా పులిలా గర్జిస్తూ.. ప్రత్యర్థుల భరతం పడుతుంది. కానీ, వెస్టిండీస్ మాత్రం చెత్త ఆటతో వరుసగా సిరీస్‌లు సమర్పించుకుంటోంది. ఇదివరకూ సొంతగడ్డపై ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన విండీస్ ఇప్పుడు ఆసీస్ చేతిలోనూ అదే అవమానానికి చేరువలో ఉంది. టిమ్ డేవిడ్ విధ్వంసక సెంచరీతో మూడో టీ20లో జయభేరి మోగించిన కంగారూ జట్టు.. నాలుగో మ్యాచ్‌లోనూ కరీబియన్ సైన్యాన్ని చిత్తు చేసింది.

సెయింట్ కిట్స్‌లో జరిగిన గేమ్‌లో రొవ్‌మన్ పావెల్(28), రొమారియో షెపర్డ్(28)లతో పాటు అందరూ సమిష్టిగా రాణించగా 205 రన్స్ కొట్టింది విండీస్. ఈ మ్యాచ్ అయినా గెలిచి పరువు కాపాడుకుందామనుకున్న హోప్ బృందం ఆశలు ఆడియాసలయ్యాయి.

భారీ ఛేదనలో కామెరూన్ గ్రీన్(55 నాటౌట్), వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్(51) లు చెలరేగి ఆడి లక్ష్యాన్ని కరిగించారు. ఇంగ్లిస్ ఔటయ్యాక అరోన్ హర్డీ(23) ధనాధన్ ఆడడంతో 19.2 ఓవర్లలో ఏడు వికెట్ల తేడాతో ఆసీస్ గెలుపొందింది. ఇరుజట్ల మధ్య చివరిదైన ఐదో టీ20 జూలై 28న జరుగనుంది.

## కెప్టెన్‌గా ఒకే సిరీస్‌లో అత్యధిక స్కోర్

**చరిత్ర సృష్టించిన గిల్**

**మాంచెస్టర్:** భారత టెస్టు జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలి సిరీస్‌లోనే రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. బర్మింగ్‌హమ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కి సంచలనం సృష్టించిన గిల్.. మరో రికార్డు నెలకొల్పాడు. మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో జట్టును గట్టెక్కించే ఇన్నింగ్స్ ఆడుతున్న సారథి.. 700 రన్స్‌తో చరిత్రకెక్కాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ కొట్టిన మొట్ట మొదటి భారత కెప్టెన్‌గా గిల్ అవతరించాడు. ఆటగాడిగా చూస్తే.. ఈ ఘనత సాధించినా నాలుగో ఇండియన్‌గా రికార్డు తన పేరిట రాసుకున్నాడీ యువ నాయకుడు.



మాంచెస్టర్ టెస్టులో పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ఆదుకునే పనిలో పడిన గిల్ అర్ధ శతకంతో రాణించాడు. ఈ సిరీస్‌లో 700 పరుగులకు చేరువైన అతడు.. లెజెండ్ సునీల్ గవాస్కర్ రికార్డు బద్ధలు కొట్టాడు. ఇక కెప్టెన్‌గా ఏడొందలకు పైగా రన్స్ చేసిన దిగ్గజాల సరసన నిలిచాడు గిల్. అతడి కంటే ముందు డాన్ బ్రాడ్‌మన్ గ్యారీఫీల్డ్ సోబర్స్, గ్రెగ్ ఛాపెల్, డేవిడ్ గోవర్, గ్రాహమ్ గూచ్, గ్రేమ్ స్మిత్‌లు ఈ మైలురాయిని సాధించారు.

**ఒకే సిరీస్‌లో ఏడొందలు కొట్టిన భారత క్రికెటర్లు ఎవరంటే..?**

సునీల్ గవాస్కర్-వెస్టిండీస్‌పై 1971లో 774 పరుగులు.

సునీల్ గవాస్కర్-వెస్టిండీస్‌పై 1978/79లో 732 పరుగులు.

యశస్వీ జైస్వాల్-ఇంగ్లండ్‌పై 2024లో 712 రన్స్.

శుభ్‌మన్ గిల్-ఇంగ్లండ్‌పై 2025 అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో..

# ప్రపంచ చాంపియన్‌షిప్ లెజెండ్స్ లీగ్‌లో
# భారత్‌కు రెండో ఓటమి..!

**ధావన్ శ్రమ వృథా..!**



**న్యూఢిల్లీ:** ప్రపంచ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో ఇండియా ఛాంపియన్స్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలి యా చాంపియన్స్-ఇండియా చాంపియన్స్ మధ్య శనివారం మ్యాచ్ జరిగింది. యువరాజ్ సింగ్ నేతృత్వంలోని జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. శిఖర్ ధావన్ 91 పరుగులు చేశాడు. భారత్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆరు వికెట్ల కోల్పోయి 19.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కల్లమ్ ఫెర్గూసన్ (70) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు దక్కింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో భారత్ ఆరో స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా జట్టు మూడో స్థానంలో ఉంది. మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఐదు పాయింట్లు ఉన్నాయి. భారత్ వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమిపాలైంది. భారత్-పాక్ మ్యాచ్ రద్దు కావడంతో భారత్ ఖాతాలో ఒకే ఒక పాయింట్ ఉన్నది. పాక్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకున్న విసయం తెలిసిందే. ఇంతకుముందు మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై ఓటమిపాలైంది. ఈ నెల 27న ఇంగ్లండ్‌తో, జూలై 29న వెస్టిండీస్‌తో భారత్ మ్యాచులు ఆడనున్నది

### భారత్ ఇన్నింగ్స్ ఇలా..

ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత చాంపియన్స్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. ఉతప్ప, ధావన్ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఉతప్ప 21 బంతుల్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 37 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన అంబటి రాయుడు మరోసారి ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. దక్షిణాఫ్రికాపై సైతం డకౌట్ అయిన విషయం తెలిసిందే. ఇక సురేశ్ రైనా 11 బంతుల్లో 11 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్ మూడు పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ధావన్, యూసుఫ్ పఠాన్ ఐదవ వికెట్‌కు 100 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ధావన్ 60 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 91 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. యూసుఫ్ పఠాన్ 23 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 52 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆస్ట్రేలియా తరఫున డేనియల్ క్రిస్టియన్ రెండు వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ బ్రెట్ లీ, డార్సీ షార్ట్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.

### ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ఇలా..

204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు 65 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. షాన్ మార్ష్ 11 పరుగులు చేసి ఔటయ్యాడు. క్రిస్ లిన్ 10 బంతుల్లో ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 25 పరుగులు చేశాడు. డార్సీ షార్ట్ 15 బంతుల్లో మూడు ఫోర్లతో 20 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెక్ డంక్ ఖాతా తెరువకుండానే అవుట్ అయ్యాడు. 5వ వికెట్‌కు ఫెర్గూసన్‌తో కలిసి క్రిస్టియన్ 90 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. క్రిస్టియన్ 28 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెన్ కటింగ్ ఆరు బంతుల్లో 15 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఫెర్గూసన్, రాబ్ క్వినీతో కలిసి ఆస్ట్రేలియా జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఫెర్గూసన్ 38 బంతుల్లో ఐదు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 70 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.



# మృణాల్‌ను చూస్తే మతిపోవాల్సిందే

టాకీస్: అందాల భామ మృణాల్ ఠాకూర్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. మరాఠీ బుల్లితెరపైకి నటిగా ఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఆ తర్వాత నెమ్మదిగా కథానాయికగా మారింది. హిందీలో హీరోయిన్ ఆఫర్స్ అందుకుంటూ అద్భుతమైన నటనతో మెప్పించింది. మృణాల్ కు ఎక్కువగా క్రేజ్ వచ్చింది మాత్రం తెలుగు సినిమాతోనే. డైరెక్టర్ హను రాఘవపూడి తెరకెక్కించిన సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఇందులో సీతామహాలక్ష్మీ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. దీంతో తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంది. తెలుగుతోపాటు అటు హిందీలోనూ మరిన్ని ఆఫర్స్ అందుకుంది. అయితే ఫ్యామిలీ మ్యాన్ సినిమా తర్వాత మృణాల్ సైలెంట్ అయ్యింది. ఈ సినిమా నిరాశపరచడంతో మృణాల్ కు అంతగా ఆఫర్స్ రావడం లేదు అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే కల్కి సినిమాలో చిన్న పాత్రలో మెరిసింది. ఇదిలా ఉంటే తాజాగా మృణాల్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మృణాల్ మాట్లాడుతూ.. నా కెరీర్ బిగినింగ్ లో నేను చాలా ఆఫర్స్ వదులుకున్నా.. ఆ సినిమాల్లో ఇంటిమేట్ సీన్స్ కారణంగా నా పేరెంట్స్ వద్దన్నారు. ఇంటిమేట్ సీన్స్, లిప్ లాక్ సీన్స్ చేసినప్పుడు నేను భయపడతాను. ఇటీవలే కల్కి సినిమాలో చిన్న పాత్రలో మెరిసింది. ఇదిలా ఉంటే తాజాగా మృణాల్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మృణాల్ మాట్లాడుతూ.. నా కెరీర్ బిగినింగ్ లో నేను చాలా ఆఫర్స్ వదులుకున్నా.. ఆ సినిమాల్లో ఇంటిమేట్ సీన్స్ కారణంగా నా పేరెంట్స్ వద్దన్నారు. ఇంటిమేట్ సీన్స్, లిప్ లాక్ సీన్స్ చేసినప్పుడు నేను భయపడతాను. అందువల్లే చాలా ఆఫర్స్ కు నో చెప్పా.. ఆతర్వాత నా పేరెంట్స్ ను కూర్చోబెట్టి వివరించా.. ఇంటిమేట్ సీన్స్ అనేవి సినిమాలో భాగమే.. నేను నో చెప్పడం వల్ల మంచి అవకాశాలను మిస్ చేసుకున్నా.. అలా అని అన్ని అలాంటి సినిమాలే చేస్తానని కాదు అంటూ చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# పెద్ది షూటింగ్‌కి బ్రేక్




టాకీస్: గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు-జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం.

ఈ సినిమా ఉత్తరాంధ్ర విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇందులో వచ్చే ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్, భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడనంత విజువల్ ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. 'రంగస్థలం' కంటే ఇది చాలా గొప్పగా ఉంటుందని రామ్‌చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఈ కాంబోలో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇకపోతే, చరణ్ ప్రస్తుతం మరో రెండు మూడు ప్రాజెక్టుల కోసం కథలు వింటున్నట్లు సమాచారం. మొత్తానికి 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు అయితే ఉన్నాయి.

# నా పర్సనల్ లైఫ్‌ని అందుకే సీక్రెట్‌గా ఉంచుతున్నా: లోకేష్ కనగరాజ్



టాకీస్: తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తన అప్‌కమింగ్ 'కూలీ' సినిమా ప్రమోషన్లలో భాగంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియాలో పెరుగుతున్న ద్వేషం (హేట్), అభిమానుల గొడవల కారణంగా తాను తన వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా ఉంచుతున్నానని లోకేష్ వెల్లడించారు.

ఒక ఇంటర్వ్యూలో లోకేష్ మాట్లాడుతూ.. నేను నా పర్సనల్ లైఫ్‌ని సోషల్ మీడియాలో ఉన్న నెగెటివిటీ, హేట్ కారణంగా ప్రైవేట్‌గా ఉంచుతున్నాను. ఒకసారి నేను నిద్రలో ఉండగా పొరపాటున ట్విట్టర్‌లో ఒక ఫ్యాన్ వార్ పోస్ట్‌ను లైక్ చేశాను. వెంటనే నాకు చాలా వైపుల నుండి కాల్స్ వచ్చాయి. దాంతో ఆ పోస్ట్‌ను వెంటనే అన్‌లైక్ చేయాల్సి వచ్చింది. ఆ సంఘటన జరిగినప్పటి నుంచి, నా ట్విట్టర్ అకౌంట్‌ను నా మేనేజర్ మాత్రమే ఆపరేట్ చేస్తున్నారని.. ఇది జరిగిన తర్వాత నా పర్సనల్ లైఫ్‌ని సోషల్ మీడియాలో ఎక్స్‌పోజ్ చేయవద్దని నిర్ణయించుకున్నట్లు లోకేష్ చెప్పుకొచ్చాడు. లోకేష్ చేసిన వ్యాఖ్యలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఎదుర్కొంటున్న తీవ్రమైన ఒత్తిడిని, అభిమానుల మధ్య జరిగే అనవసరమైన గొడవల వల్ల ఎదురయ్యే ఇబ్బందులను స్పష్టం చేస్తున్నాయి.

# రాయప్పగా డైలాగ్ కింగ్..

## సాయికుమార్ బర్త్ డే స్పెషల్ లుక్ వైరల్




టాకీస్: నటుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, టెలివిజన్ ప్రజెంటర్‌గా, నిర్మాతగా దశాబ్ధాలుగా తన సినీ ప్రస్థానాన్ని సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్నాడు సాయికుమార్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టాడు. సాయికుమార్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి తాజాగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇందులో రాయప్ప పాత్రలో నటిస్తున్నాడు సాయికుమార్. చేతిలో కర్రపట్టుకున్న లుక్‌తో సాయికుమార్ ఇందులో వృద్ధుడిగా కనిపించబోతున్నట్టు అర్థమవుతోంది.

బర్త్ డే సందర్భంగా సాయికుమార్ నటిస్తోన్న 12 ఏ రైల్వే కాలనీ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇందులో పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. కనిపించే మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపాలైతే.. కనిపించని ఆ నాలుగో సింహమే రా పోలీస్.. అంటూ తన డైలాగ్ డెలివరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సాయికుమార్ ఇండస్ట్రీలో 50 ఏండ్ల ప్రయాణాన్ని ఈ ఏడాదే పూర్తి చేసుకున్నాడని తెలిసిందే.

సాయికుమార్ దేవుడు చేసిన పెళ్లి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సిల్వర్ స్కీన్‌పై ఎంట్రీ ఇచ్చిన సాయికుమార్ హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్నాడు. పుట్టినరోజు సందర్భంగా సాయికుమార్‌కు అభిమానులు, ఫాలోవర్లు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# నువ్వు మామూలోడివి కాదు

## విజయ్ దేవరకొండపై రష్మిక ప్రశంసల జల్లు



టాకీస్: యంగ్ హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో వస్తున్న చిత్రం కింగ్‌డమ్. ఈ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాపై విజయ్ సన్నిహితురాలు రష్మిక మందన్న స్పందించారు. నిన్న రిలీజైన కింగ్‌డమ్ ట్రైలర్ చూశాక తన అభిప్రాయాలను పంచుకున్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఆమె "నువ్వు నిజంగా అద్భుతం. నేను నీలా 50 శాతం నటించగలిగితే బాగుండు... ఈ ట్రైలర్ ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని నాలుగు రోజుల నుంచి వెయిటింగ్.... నేనెప్పుడూ చెబుతుంటాను... నువ్వు మామూలోడివి కాదని" అంటూ విజయ్ అభినయాన్ని ఉద్వేగభరితంగా పొగిడారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని తెరకెక్కించిన తీరు, ఆయన విజన్, మరియు కథను చెప్పిన విధానంపై రష్మిక ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం, నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రాణం పోసిందని తెలిపారు. ఈ సినిమా కోసం తాను ఆతృతగా ఎదురుచూస్తున్నానని రష్మిక వెల్లడించారు. అలాగే, చిత్ర బృందం మొత్తానికి, ముఖ్యంగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. రష్మిక వ్యాఖ్యలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. విజయ్ దేవరకొండ-రష్మిక మధ్య అనుబంధం ఉందని గత కొంతకాలంగా వార్తలు వస్తున్న నేపథ్యంలో, రష్మిక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కింగ్‌డమ్ చిత్రానికి తన వ్యాఖ్యల ద్వారా రష్మిక ప్రమోషన్ చేస్తున్నట్టుందని నెటిజన్లు అంటున్నారు.



# సోషల్ మీడియాలో పనిలేనోళ్ళు ఎక్కువయ్యారు: రకుల్ ప్రీత్ సింగ్

టాకీస్: సోషల్ మీడియాలో తరచుగా సెలబ్రిటీలపై ట్రోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ట్రోలింగ్‌లు, ప్రతికూల వ్యాఖ్యలపై నటీనటులు అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ విషయంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చే అనవసర విమర్శలపై రకుల్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దురదృష్టవశాత్తూ, మన దేశంలో చాలా మందికి ఎలాంటి పనిలేదు. వారందరికీ ఉచిత డేటా ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, ఇతరుల జీవితాల గురించి కామెంట్స్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పనిలేకుండా పోయింది" అని అన్నారు. కాగా రకుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

మరోవైపు రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న వేధింపులు, ట్రోలింగ్‌కు అద్దం పడుతున్నాయి. ఉచిత డేటా ప్లాన్‌ల లభ్యత, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు సులభంగా చేరువయ్యారని, అయితే దీనిని దుర్వినియోగం చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని ఆమె పరోక్షంగా అభిప్రాయపడ్డారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.